



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 197 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 26 సోమవారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

# మళ్లీ చేరికలు?




మ్యుఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విదేశాల నుంచి రావడంతో తిరిగి కండువాలు కప్పుకోవడం మొదలవుతుందన్న ప్రచారం కాంగ్రెస్ పార్టీలో జోరుగా సాగుతుంది. అనేక మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేతలతో టచ్‌లోకి వెళ్లారని తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ కు చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్సీలు, పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లు చేరేందుకు సిద్ధమవు తున్నారని తెలిసింది. ఈ మేరకు రేవంత్ రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం

- జంపింగ్‌లతో ఫలించని కేసీఆర్ బుజ్జగింపులు
- కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్న నేతలు
- టచ్‌లో మరో ఎనిమిది మంది
- ఆందోళనలో కారు పార్టీ కేడర్
- యువ నాయకత్వంపై బీఆర్ఎస్ దృష్టి

**హైదరాబాద్ ఆగస్టు 25,** దాదాపు పక్షం రోజుల పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చారు. ఢిల్లీకి వెళ్లి వచ్చారు. ఆయన హైదరాబాద్ కు చేరుకుని వెంటనే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మొన్నటి వరకూ చేరికలు నిలిచిపోయాయి. ఆషాఢమాసం కావడంతో చేరదామనుకున్న వారు కూడా మంచి ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఇక శ్రావణ మాసం వచ్చేసింది. మంచి ముహూర్తాలున్నాయి. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విదేశాల నుంచి రావడంతో తిరిగి కండువాలు కప్పుకోవడం మొదలవుతుందన్న ప్రచారం కాంగ్రెస్ పార్టీలో జోరుగా సాగుతుంది. అనేక మంది బీఆర్ఎస్

మిగతా 2లో

## అంతరిక్ష రంగంలో దూకుపోతోన్న భారత్

- క్రియాశీల రాజకీయల వైపు మొగ్గు చూపుతున్న యువత
- తెలుగువారికి తెలుగు బాష దినోత్సవ శుభాకాంక్షలు
- మన్‌కీ భాత్‌లో ప్రధాని మోడీ



ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఆకాశవాణిలో 'మన్ కీ బాత్'లో ప్రసంగించారు. ఈ నెల 29న తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటారని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు అందరికీ తెలుగు భాష దినోత్సవ శుభాకాంక్షలు అని ప్రధాని మోడీ తెలియజేశారు. ఇక అంతరిక్ష రంగంలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని తెలిపారు.

2

## రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పారదర్శకత పాటించాలి

- రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పారదర్శకత పాటించాలి
- రిజిస్ట్రేషన్ శాఖలో త్రిముఖ వ్యూహం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



రిజిస్ట్రేషన్ శాఖలో త్రిముఖ వ్యూహం రిజిస్ట్రేషన్ శాఖలో త్రిముఖ వ్యూహాన్ని రూపొందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు.

2

## నాలాపై కట్టిన ప్రభుత్వ కార్యాలయాన్ని సైతం కూల్చివేస్తారా ?

**హైడ్రా కూల్చివేతలపై ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ**



ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన భవనాలను భవనాలను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు.. ఆ పరిధిలో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలను కూలుస్తారా? అంటూ ఎంపీ అసదుద్దీన్ నిలదీశారు. నెక్లెస్ రోడ్ సైతం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని, జీహెచ్‌ఎంసీ సైతం నీటికుంటలో నిర్మించిందేనని.. నాలాపై కట్టిన కార్యాలయాన్ని సైతం కూల్చివేస్తారా? అంటూ ప్రశ్నించారు.

2

## క్రీడలకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్

- వచ్చే ఏడాది నుంచే స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం
- 2028 ఒలింపిక్స్ లో అత్యధిక మెడల్స్ తెలంగాణ నుంచి సాధించేలా కార్యాచరణ
- 2036 ఒలింపిక్స్ బిడ్ ఇండియాకు దక్కితే హైదరాబాద్ ప్రధాన వేదికగా ఉండేలా ప్రయత్నం
- హైదరాబాద్ మారథాన్ 2024 ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్:** క్రీడలు, క్రీడల నిర్వహణకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2036 ఒలింపిక్స్ నిర్వహణ అవకాశం ఇండియాకు దక్కితే గనుక హైదరాబాద్‌ను ప్రధాన వేదికగా ఉంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కూడా అభ్యర్థించినట్లు వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం

మిగతా 2లో

## తీగలకు అడ్డు వస్తే చెట్లను నరుకుతారా?

- విచక్షణారహితంగా చెట్లను తొలగించడం దుర్మార్గం
- విద్యుత్తు అధికారులపై ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్



2

విద్యుత్తు తీగలకు అడ్డు వస్తున్నాయని కొమ్మలను గాకుండా చెట్లనే నరికి వేస్తారా? అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విద్యుత్తు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో చెట్లను నరకడాన్ని గమనించిన ఆయన ఈ విషయమై విద్యుత్ అధికారులను ప్రశ్నించారు.

## పెద్దల అక్రమ కట్టడాలు కూలిస్తే మంచిదే.. కానీ పేదల జోలికెళ్లొద్దు

- సామాన్యులు, పేదలను భయపెడుతున్నారు
- ఆయనకు ఆయనే హీరో అనుకుంటున్న సీఎం
- కట్టడాలకు అనుమతిచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటారా
- ఎంపీ ఈటెల రాజేందర్



2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

## రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పారదర్శకత పాటించాలి

హైదరాబాద్, ఆగస్టు25 రిజిస్ట్రేషన్ శాఖలో త్రిముఖ వ్యూహాన్ని రూపొందించాలని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఆదివారం ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే రెండేండ్లలో ప్రభుత్వ భవనాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు సేవలు అందిస్తాయని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని రిజిస్ట్రేషన్ శాఖల్లో ఉన్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని చెప్పారు. నూతన టెక్నాలజీని వినియోగించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఉద్యోగులకు సూచించారు. నిజాయితీ, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అద్దెలు, తదితర వసతులకు అవసరమైన బడ్జెట్‌ను త్వరలోనే మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యదర్శి, స్టాంపులు రిజిస్ట్రేషన్ల కమిషనర్ బుద్ధప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ 2014లో రూ. 2,746 కోట్లుగా ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం నిరుడికి 14,588 కోట్లకు చేరుకున్నదని వివరించారు. అనంతరం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వార్షిక నివేదికను మంత్రి విడుదల చేశారు. సమావేశంలో అదనపు ఐజీలు, డీఐజీలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దల అక్రమ కట్టడాలు కూలిస్తే మంచిదే.. కానీ పేదల జోలికెళ్లొద్దు

**హైదరాబాద్:** అక్రమ నిర్మాణాలు చేపట్టిన పెద్దల ఇళ్లను కూల్చివేస్తే ఫర్వా లేదని, పేదల ఇళ్ల జోలికి వెళ్లవద్దని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ హైడ్రా అధికారులను హెచ్చరించారు. హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కూల్చివేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్ద పెద్ద వాళ్ల అక్రమ నిర్మాణాలను పక్కనబెట్టి సామాన్యులు, మధ్యతరగతి ప్రజలను భయపెడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నాలుగు రోజులుగా ఆయన్ను ఆయనే హీరో అనుకొని హైడ్రామా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అయ్యప్ప సొసైటీలో కూల్చివేతలు చేసి కేసీఆర్ ఫొటోలకు ఫోజులిచ్చారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా ఫోజులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజంగానే అవి అక్రమ నిర్మాణాలతై మరి అనుమతులు ఇచ్చిన కలెక్టర్లు, జీహెచ్‌ఎంసీ కమిషనర్లు. సంబంధిత అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఈటల ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి వందేళ్ల చరిత్ర ఉందని, రేవంత్ రెడ్డి వచ్చాక కాంగ్రెస్ పుట్టలేదని స్పష్టం చేశారు. 30, 40 ఏళ్ల కిందట కాంగ్రెస్ పాలనలో ఇక్కడ చెరువుల్లో ఎఫ్ టీఎల్ భూముల్లో ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారని, ఇళ్లు కట్టించారని, లే అవుట్లకు అనుమతులు ఇచ్చారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అటువంటి పట్టా భూముల్లోని ఇళ్లను, లే అవుట్లను తొలగిస్తామంటూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. తమ ఇళ్లు కూల్చివేస్తారేమోనని సాహెబ్ నగర్, ఫాక్స్ సాగర్ ప్రజలు భయపడుతున్నారని వివరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించే దమ్ము లేక, వాటిపై చర్చించే ధైర్యం లేక ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. బతుకమ్మ కుంట ఎవరు పూడ్చారు? ప్రభుత్వమే పూడ్చివేసిదని, కరీంనగర్ లో చెరువులను కూడా ప్రభుత్వమే పూడ్చేసిందని అన్నారు. ఇలా ప్రభుత్వం పూడ్చేసిన చెరువులు ఎన్ని అనేది లెక్క తేలాలని కోరారు. ఎఫ్ టీఎల్ భూముల్లో పట్టాలు ఇవ్వడంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేతప్ప, రాత్రిపూట దొంగల్లాగా వెళ్లి మిషన్లతో సామాన్యుల ఇళ్లు కూలగొట్టే పద్ధతి మంచిది కాదని అన్నారు.

## తీగలకు అడ్డు వస్తే చెట్లను నరుకుతారా?

**సిద్దిపేట, ఆగస్టు 25 :** విద్యుత్తు తీగలకు అడ్డు వస్తున్నాయని కొమ్మలను గాకుండా చెట్లనే నరికి వేస్తారా అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విద్యుత్తు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో చెట్లను నరకడాన్ని గమనించిన ఆయన ఈ విషయమై విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. 'పసిపిల్లల్లా ఇరవై ఏండ్లుగా చెట్లను పెంచాం.. కరెంట్ తీగలకు అడ్డం వస్తే చెట్లను కాదు.. కొమ్మలను నరకండి.. పూర్తిగా చెట్లను నరికివేయడం ఏమిటి? అని నిలదీశారు. ముందుచూపు లేకుండా, పర్యవేక్షణ లేకుండా గుడ్డిగా కార్మికులను పెట్టి చెట్లను తొలగించడంపై మండిపడ్డారు. పర్యావరణానికి ఎంతో ఉపయోగపడే చెట్లను విచక్షణారహితంగా తొలగించడం దుర్మార్గమని, తొలగించాలని ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మళ్లీ చేరికలు....

ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేతలతో టచ్‌లోకి వెళ్లారని తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ కు చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్సీలు, పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితులైన పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి వారు కూడా పార్టీని వదలి పెట్టారు. దీంతో మరికొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లు చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు రేవంత్ రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. మరో ఎనిమిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలకు టచ్ లో ఉన్నారని చెబుతున్నారు. వీరంతా విడతల వారీగా ఈ నెల 22వ తేదీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరతారన్న టాక్ వినపడుతుంది. బీఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు వరసపెట్టి కాంగ్రెస్ లోకి వెళుతుండటం కొంత గులాబీ పార్టీలో ఆందోళన రేకెత్తిస్తుంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే తిరిగి టిక్కెట్లు ఇచ్చినా కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచి మరీ గెలిచిన ఎమ్మెల్యేలు జంప్ చేయడమేంటని ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వారికి టిక్కెట్లు కూడా రావని, టిక్కెట్ కోసం ఢిల్లీ చుట్టూ ప్రదిక్షిణలు చేయాలని కారు పార్టీ అగ్రనేతలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినా కేసీఆర్ మాటలను ఎమ్మెల్యేలు లెక్క చేయడం లేదు. మరో నాలుగేళ్లు అధికార పార్టీలో ఉండటమే మేలన్న అభిప్రాయానికి ఎక్కువ మంది వచ్చినట్లు సమాచారం. అందుకోసమే పెద్దగా పదవులపై హామీలు ఇవ్వకున్నా జంప్ చేయడానికి సిద్ధపడుతున్నారు. నిజానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో నేరుగా కేసీఆర్ మాట్లాడుతున్నారు. పార్టీని వీడతారని అనుమానం వచ్చిన ఎమ్మెల్యేలతో నేరుగా సమావేశమై వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని, పార్టీ మారి ఇబ్బందులు పడవద్దని సుతిమెత్తంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినా కేసీఆర్ మాటలు వారి చెవికెక్కడం లేదు. ఎమ్మెల్యేలు ఎక్కువ మంది పార్టీని వీడితే తమను మానసికంగా దెబ్బకొట్టాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని కేసీఆర్ భావిస్తున్నారు. అందుకే బయటకు కనిపించకుండా వెళ్లేవారిని మనం ఆపలేమని, కొత్త నాయకత్వంపై దృష్టి సారించాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కేసీఆర్ చెప్పినట్లు తెలిసింది. ఎంతకాలం ఆపుతామని ఆయన అన్నట్లు తెలిసింది. మొత్తం మీద మళ్లీ తెలంగాణలో చేరికలు ఊపందుకోనున్నాయి.

## క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ

నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి మారథాన్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హైదరాబాద్ మారథాన్ నిర్వాహకులను, స్పాన్సర్లను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాబోయే ఖేలో ఇండియా యువ క్రీడల నిర్వహణకు తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రిగారిని కలిసి కోరిన విషయాన్ని వివరించారు. దేశంలో ఏ క్రీడలు జరిగినా తెలంగాణలో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించాల్సిన సందర్భాల్లో గత ప్రభుత్వాల ఫోకస్ తప్పడం వల్లే ఈ దేశానికే క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ నగరం ఆ ప్రాధాన్యత నుంచి పక్కకు జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్రీడలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. 2028 ఒలంపిక్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక మెడల్స్ సాధించాలన్న లక్ష్యంతో కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే ఏడాది నుంచే ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి దక్షిణ కొరియా స్పోర్ట్స్ వర్సిటీ సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లోని స్టేడియాలను ఒలింపిక్స్ స్థాయికి అప్ గ్రేడ్ చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని క్రీడాప్రాంగణాల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

# నాలాపై కట్టిన ప్రభుత్వ కార్యాలయాన్ని సైతం కూల్చివేస్తారా?

హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలంటూ హైడ్రా కూల్చివేస్తున్నది. సినీ నటుడు నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌తో పాటు ప్రొ కబడ్డీ లీగ్ ఓనర్ అనుపమ, కావేరి సీడ్స్ యజమాని భాస్కర్‌రావులతో పాటు పలువురి భవనాలను సైతం కూల్చివేసింది. ఇందులో పలువురు ఎంఐఎం నేతల భవనాలు సైతం ఉన్నాయి. ఈ అంశంపై ఎంఐఎం అధినేత, ఎంపీ అక్బరుద్దీన్ ఒవైసీ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్ నగరంలోని హుస్సేన్ సాగర్ వద్ద నిర్మించి ప్రభుత్వ కార్యాలయాలను సైతం కూల్చివేస్తారా? అంటూ రేవంత్ రెడ్డి సర్కారును ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన భవనాలను భవనాలను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు.. ఆ పరిధిలో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలను కూలుస్తారా? అంటూ నిలదశారు. నెక్లెస్ రోడ్ సైతం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని, జీహెచ్‌ఎంసీ సైతం నీటికుంటలో నిర్మించిందేనని.. నాలాపై కట్టిన కార్యాలయాన్ని సైతం కూల్చివేస్తారా? అంటూ తీవ్రంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సీసీఎంబి ఆఫీస్ హిమాయత్ సాగర్ వద్దనే ఉందని.. అలాగే, నగర పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు సైతం ఎల్‌టీఎఫ్ పరిధిలోనే ఉన్నాయన్నారు. గోల్కొండలో ఉన్న చెరువులో గోల్ఫ్ కోర్టు ఉందని.. ఆ గోల్ఫ్ కోర్టులో ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు సైతం గోల్ఫ్ ఆడుకుంటారని.. అక్కడికి వెళ్లి చూడాలని.. లేకపోతే ఫొటోలు కావాలంటే తానే ఇస్తానన్నారు. ఎల్‌టీఎఫ్ సమస్యపై నగర మేయర్‌ను కలిశామని.. ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందో చూస్తానన్నారు. వక్ఫ్‌బోర్డుకు వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడుతుందోని.. ముస్లింలను లేకుండా చేయాలని మోదీ ప్రభుత్వం చూస్తుందంటూ ఆయన మండిపడ్డారు. మజీద్‌లు, దర్గాల లాగే వక్ఫ్ ఆస్తులు ప్రభుత్వ ఆస్తులు కావన్న ఆయన.. ఎప్పటి నుంచో ఉన్న వక్ఫ్ ఆస్తులకు డీడ్ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మక్కా మసీద్‌కు డీడ్ కావాలంటే ఎక్కడ తేవాలంటూ కేంద్రాన్ని నిలదీశారు.

## అంతరిక్షం రంగంలో దూకుపోతోన్న భారత్

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఆకాశవాణిలో 'మన్ కీ బాత్'లో ప్రసంగించారు. ఈ నెల 29న తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటారని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు అందరికీ తెలుగు భాష దినోత్సవ శుభాకాంక్షలు అని ప్రధాని మోడీ తెలియజేశారు. ఇక అంతరిక్ష రంగంలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని తెలిపారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని మోడీ వెల్లడించారు. చంద్రయాన్3 విజయానికి గుర్తుగా అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ ఏడాది తొలిసారి అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నామని మోడీ చెప్పారు. గతంలో లేని విధంగా ఇప్పుడు స్పేస్ సైన్స్ పట్ల యువత ఆకర్షితం అవుతోందని ప్రధాని తెలియజేశారు. అంతరిక్ష రంగంలో వివిధ సంస్కరణల నుంచి దేశ యువత ఎంతగానో లబ్ధి పొందిందని ప్రధాని తెలిపారు. మోడీ ఈ కార్యక్రమంలో యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో కూడా మాట్లాడారు. వారు ఐఐటి మద్రాసు పూర్వ విద్యార్థులు స్పేస్ స్టార్టప్ 'గ్యాలక్స్ ఐ'ని వారు నిర్వహిస్తున్నారు. వారు మోడీకి తమ కృషిని వివరించారు. దేశంలో వృద్ధి చెందుతున్న చైతన్యవంతమైన స్పేస్ ఎకో సిస్టమ్‌ను కొనియాడారు. రాజకీయాల్లోకి రావాలని లక్ష మంది యువజనులకు తాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పిలుపు ఇచ్చానని, ఆ పిలుపునకు యువత నుంచి విశేషంగా స్పందన వచ్చిందని, యువత క్రియాశీల రాజకీయాల వైపు మొగ్గు చూపుతోందని ప్రధాని వెల్లడించారు. వారికి సరైన అవకాశం, మార్గదర్శనం ఇవ్వవలసిన అవసరం ఉందని ఆయన సూచించారు. రాజకీయ నేపథ్యం ఏమీ లేకుండా యువజనులు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యాన్ని దృఢతరం చేస్తుందని మోడీ చెప్పారు. తన పిలుపుపై యువజనులు తనకు లేఖ రాయడమే కాకుండా, సామాజిక మాధ్యమంలో కూడా స్పందించారని ఆయన తెలిపారు. వారు అనేక రకాల సూచనలు చేశారని మోడీ చెప్పారు. కుటుంబ రాజకీయాలు కొత్త ప్రతిభను అణచివేస్తాయని వారు అభిప్రాయం వెలిబుచ్చారని ఆయన చెప్పారు. అట్టడుగు స్థాయిలో పని చేసిన మంచి అనుభవం తమకు ఉందని, కనుక ప్రజల సమస్యల పరిష్కారానికి తాము చేయూత ఇవ్వగలమని కొంత మంది యువజనులు తనకు రాశారని ప్రధాని వెల్లడించారు. వారి అనుభవం, అభిలాష దేశానికి ఉపయుక్తం కాగలవని ఆయన అన్నారు. ఈ సంవత్సరం హర్ ఘర్ తిరంగా ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టామని, ఆ పిలుపును పురస్కరించుకుని ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాల వద్ద జెండాలు ఆవిష్కరించారని ఆయన తెలియజేశారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చీనాబ్ రైల్వే వంతెనపై 750 మీటర్ల నిడివి గల పతాకంతో ఒక తిరంగా ర్యాలీని కూడా నిర్వహించారని మోడీ ఈ సందర్భంగా తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది ఒక సామాజిక ఉత్సవంగా మారిందని మోడీ తెలిపారు. నాడు పోరాటంలో అన్ని వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని, రాజకీయ నేపథ్యం లేకపోయినా స్వాతంత్ర్యం కోసం పోరాడారని ఆయన చెప్పారు. ఇప్పుడు వికసిత్ భారత్ సాకారానికి కూడా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి చాటాలని మోడీ పిలుపు ఇచ్చారు. వికసిత భారత్ ప్రచారోద్యమంలో చేరవలసిందిగా మోడీ యువతకు విజ్ఞప్తి చేశారు. 'ఈ మీ అడుగు మీ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగలదు' అని ఆయన అన్నారు. 21వ శతాబ్దంలో భారత్‌లో అనేక విషయాలు సంభవిస్తున్నాయని, అవి వికసిత భారత్‌కు వేదికను పటిష్ఠం చేస్తాయని ప్రధాని అన్నారు. పర్యావరణం మెరుగుదలలో వివిధ సంస్థలు, ప్రజల కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రధాని మోడీ ఆ రంగంలో సంఘటిత కృషి అవసరమని ఉద్ఘాటించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

## ఒక్కరోజైనా సామాజిక సేవల్లో తరించడం ఎంతో సంతృప్తినిస్తుంది

**మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మన్ వడ్లూరి గంగరాజు**

**ఘనంగా మాస్టర్ వడ్లూరి రిత్విక్ జన్మదిన వేడుకలు**

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ వడ్లూరి గంగరాజు అధ్వర్యంలో ఆయన కుమారుడు వడ్లూరి రిత్విక్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్బన్ డెవలప్మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి, అన్నదాన సేవా కార్యక్రమాన్ని నిర్వహించి,మొక్కలు నాటారు.అనంతరం వడ్లూరి గంగరాజు మాట్లాడుతూ జన్మదిన, వివాహ వార్షికోత్సవం తదితర వేడుకలను హంగులతో,ఆర్భాటాలు లేకుండా నిరాడంబరంగా జరుపుకోవాలని,ఒక్కరోజైనా వేడుకలను పురస్కరించుకొని వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తే ఆత్మ సంతృప్తి నిస్తుందని అన్నారు.గత 15 ఏళ్లుగా మా కుటుంబంలో ఏ వేడుకలు జరిగినా అనాథశరణాలయాలలో జరుపుకోవడాన్ని అలవాటుగా చేసుకొని సంప్రదాయంగా ఆచరణలోకి తీసుకురావాలన్నదే తన ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కెంసారం తిరుపతి,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు చంటి శ్రీనివాస్, జిల్లా స్వర్ణకారుల సంఘం కార్యవర్గ సభ్యులు కట్కోజల శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొని మాస్టర్ వడ్లూరి రిత్విక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళ ఆర్థిక సాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**అక్షర విజేత, మోర్తాడ్ :** భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామానికి చెందిన పొన్నాల గంగు అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పొన్నాల గంగు విషయమై ముచ్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి వైద్య చికిత్స నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం డబ్బులను ము ముచ్కూర్ గ్రామానికి చెందిన పొన్నాల గంగుబాయి అనే మహిళకు అదే గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ,మండల కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు

**అక్షర విజేత, మోర్తాడ్ :** భీంగల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ మానస శ్రీనివాస్ ఆదివారం రోజున బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో మరో కొంతమంది వివిధ పార్టీలకు చెందిన వారితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ సర్పంచ్ కు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ జాగిర్యాల గ్రామ సర్పంచ్ మానస శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అన్ని వర్గాల ప్రజలకు జన రంజక పథకాలను అమలు చేసి ఆకర్షిస్తున్నారన్నారు. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయనకు అండగా ఉంటూ, ఆయన బాటలోనే నడుస్తూ, మరింతప్రజాసేవ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. తాజా మాజీ సర్పంచ్ తో పాటు మాజీ వార్డ్ మెంబర్ శేఖర్, లక్ష్మి, రాజా గౌడ్, రాజేందర్, రాజన్న, మహమ్మద్, 150 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ చేరిక కార్యక్రమంలో భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరే స్వామి, జాగిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్య నారాయణ, చిన్నారెడ్డి, పల్లె శేఖర్, గంగాధర్, రాజేశ్వర్, శివ నాయక్, రత్నం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ బంధువుల ఐక్యతే మన గుడి మన బాధ్యత

**-విజయవంతమైన ఏడవ వారం**

**అక్షరవిజేత,పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని హిందూ బంధువులు కలిసి హిందూ జాగృతం అనే స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి వినూత్నతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.హిందూ జాగృతం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఆదివారం ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు స్వచ్ఛందగా హిందు బంధువులంతా కలిసి మునిసిపాలిటీ పరిధిలోని హిందుదేవాలయాల ఆవరణలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి,పరిసరాలను శుభ్రపరిచి,గుడి లోపల బయట అవసరమైన మేర రంగులు వేయడం,హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా చిత్రాలు గీయడం లాంటి పనులు చేసి,దేవాలయాల ఉనికిని కాపాడటం హిందు జాగృతం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.ఇట్టి కార్యక్రమం ఖర్చుతో కూడుకున్నదే అయినప్పటికీ పట్టణ హిందూ బంధువులు ఎవరికి వారు తోచినంతగా వంద రూపాయల నుండి ఆపై ఎంత వచ్చినా జాగృతం ఖాతాలో జమ చేయటం తో ఇంత మంచి గొప్ప కార్యక్రమం విజయవంతం అవుతోందని నిర్వాహకులు తెలిపారు.6 ఆదివారాలు ఆరు దేవాలయాలను విజయవంతంగా శుభ్రపరిచి 7 వ ఆదివారం పోచమ్మ తల్లి దేవాలయం పరిసరాలను శుభ్రపరిచి,ఆలయానికి రంగులు వేసి కొత్త శోభను తీసుకవచ్చారు.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి గ్రామ పెద్దలు,రైతులు, ప్రజలు,చిన్నారులు,ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ,వారు సైతం కార్యక్రమంలో పాలు పంచుకొంటున్నారు.





## శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు

**శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో**

**అక్షరవిజేత,చారకొండ:**తెలంగాణ రాష్ట్రంలో రెండవ అపర



భద్రాదిగా పేరుగాంచిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చారకొండ మండలం సిరిసనగండ్ల గుట్ట అయోధ్య నగర్ లో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఈరోజు 26 సోమవారం నుండి 28 బుధవారం వరకు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం చైర్మన్ దేరం రామశర్మ,ఆలయ ఈవో ఆంజనేయులు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి,27న సాయంత్రం ఉట్లు కొట్టుట,రాత్రికి రథోత్సవం,28న శివాలయం,పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు సహకరించాలని కోరారు.

## మాజీ శాసన సభ్యులుకిష్టారెడ్డికి నివాళులర్పించిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



**అక్షర విజేత, నారాయణఖేడ్:**నారాయణఖేడ్ మున్సిపల్ మా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కీర్తిశేషులు కిష్టారెడ్డి 9 వ వర్ధంతి సభ లో పాల్గొని నివాళులు అర్పించిన మాట్లాడుతూ కిష్టారెడ్డి నారాయణాఖేడ్ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కిష్టారెడ్డి తో ఉన్న సంబంధని గుర్తు చేసారు.అయన మన మధ్య లేకపోవడం బాధాకరంఅన్ని అన్నారు జహీరాబాద్ ఎంపీగా, నారాయణాఖేడ్ ఎమ్మెల్యే గెలిచి అయన కలలు నిజం చేశామన్నారు ఈ కార్యక్రమం లో కుమారులు నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి , డీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, పీసీసీ సభ్యులు శంకరయస్వామి,జహీరాబాద్ మైనారిటీ నాయకులు తన్వీర్ నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్,రసీద్, కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ, మైసమ్మ గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట

**ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని లేమూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ సహిత మైసమ్మ గ్రామదేవతల,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, అనంతరం ఇటీవల నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయం, సందర్శించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పాల్గొన్నారు.



## నూతన ఎస్సై ను సన్మానించిన సుంకేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామముకి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకులు నూతన మోర్తాడ్ మండల ఎస్సై, విక్రమ్ భూపాల్ ను సుంకేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజేశ్వర్, ఇసుక కమిటీ చైర్మన్ ఏనుగు రాయశ్వర్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఏనుగు మల్లేష్, సాయి రెడ్డి, పలువురు ఎస్ఐకు పూలమాలలు వేసి, శాలువలు కప్పి సన్మానించి, ఎస్సై కు శుభాకాంక్షలు తెలిపారు.



## కాలనీ ప్రెసిడెంట్గా మండల గిరిబాబు ఎన్నిక



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో.. బాడాంగ్గపేట్ లో 28 వార్డ్ లో గాల జనప్రియా విల్లా కాలనీ అసోసియేషన్ ఎన్నికలు... ప్రెసిడెంట్ గా మండల గిరిబాబు ఎన్నిక కాలనీ సమస్యల గురించి కాలనీ కార్య వర్గ సభ్యుల ఎన్నిక ప్రెసిడెంట్ ఎన్నిక ముఖ్య మైనది గా కాలనీ సభ్యులు ఈ రోజు ఎన్నిక నిర్వహించగా ప్రెసిడెంట్ గా సమీప ప్రత్యర్థి గోపాల్ పై మండల గిరిబాబు. గెలుపు కార్యవర్గ సభ్యులు విజయేంద్ర రెడ్డి మరియు సభ్యులు ప్రమాణ స్వీకారం కాలనీ ఎన్నికల కు సహకరించి నా గెలుపు కు సహకరించిన కాలనీ సభ్యులు అందరికి పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు కాలనీ లో నీ ప్రతి సమస్యను అధికారులు దృష్టికి వెళ్లి వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని కాలనీ వాసులకు మాటిస్తున్నాను

## ఘనంగా ఎంపీ అరవింద్ జన్మదిన వేడుకలు

అక్షర విజేత, మాక్లూర్ : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకుని భాజపా కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రం మాక్లూర్ లో ఆపార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కోసి ఒకరికొకరు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో నిజామాబాద్ పార్లమెంటు ప్రాంతాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సాగౌడ్, ఒడ్డెన్న,గంగారెడ్డి,సంతోష్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## గుడి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు

-కృతజ్ఞతలు తెలిపిన సంఘం నాయకులు

అక్షరవిజేత,పెబ్బేరు: పెబ్బేరు మండలం సూగురు గ్రామనికి చెందిన తొగట వీర క్షత్రియ సంఘము నాయకుల విన్నపం మేరకు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరసింహనాయుడు ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డిని కలిశారు. తోగుట వీర క్షత్రియ సంఘం నాయకులతో కలిసి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తోగుటవీర క్షత్రియ దేవాలయంనకు పోవడానికి రోడ్డు చాలా ఇబ్బందిగా ఉన్నదని అడగడంతో, తక్షణమే ఎమ్మెల్యే పది లక్షల రూపాయలు గుడి దగ్గరకు దారి వేయడానికి నిధులు మంజూరుకు ఆదేశించడం జరిగింది. అదేవిధంగా సాగర సంఘం భవనము మరమ్మతులకు ఐదు లక్షలు అడగగా అవి కూడా మంజూరు చేస్తానని సానుకూలంగా గ్రామ నాయకులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూగురు గ్రామ నాయకులు



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నరసింహనాయుడు,సితార వెంకటేశ్వర్లు ,రాముడు,బుచ్చిబాబు, ఈశ్వరయ్య,రాజు,సుధాకర్,కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు

## పండగలు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రశాంతంగా జరిగేలా నాయకులు సహకరించాలి..

అక్షర విజేత, మోర్తాడ్ : రాబోయే పండుగలను అని అన్ని కుల సంఘాల సభ్యులు, యువజనసంఘాల సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వినాయక చవితి, దసరా పలు ఇతరత్రా పండుగలు ప్రశాంతంగా, ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించుకునేలా సహకరించాలని మోర్తాడ్ మండల ఎస్సై భూపల్లి విక్రం అన్నారు. ఎస్సైను కలిసిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మోర్తాడ్ మండల కిసాన్ కేత్ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ బూత్ పురం మహిపాల్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, ప్రమోద్, లింబన్న, కడపటి రమేష్, ఆరుగుల రమేష్, ఏనుగు మోహన్, శ్రీనివాస్, కొమిరే శ్రీధర్, రాజేశ్వర్, సంతోష్, రాజు,భరత్, లక్ష్మణ్, ప్రమోద్, లింబన్న, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అంజద్, ఎం,డి నసీర్, హర్షద్ పలువురు కాంగ్రెస్ నాయకులు నూతన ఎస్సైని కలిసి పూల మాలలు వేసి, శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# అక్షర విజేత కథనానికి స్పందన

మరుగుదొడ్ల నిర్మాణ బాధితులకు నిధులు అందజేసిన భీంగల్ మండల అధికారులు

అక్షర విజేత, మోర్తాడ్ : భీంగల్ మండలంలోని దేవక్క పేట గ్రామ తాజా మాజీ ప్రజాప్రతి నిధులైన సర్పంచ్ అనిల్ ,మాజీ ఉప సర్పంచ్ జే.సునీత లు కలిసి గ్రామంలో నిర్మించిన 13 మంది కుటుంబాల వారు మరుగుదొడ్లను నిర్మించుకున్నారు. అట్టి నిధులైన ఒక లక్ష 60 వేల రూపాయలను తాజా మాజీ ప్రజాప్రతినిధులు సొంతానికి వాడుకోవడం జరిగింది. తమకు మరుగుదొడ్ల బిల్లులు రావడంలేదని, భీంగల్ మండల ఎంపీడీవో సంతోష కుమార్ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లడం జరిగింది. దీంతో భీమ్గల్ మండల ఎం.పీ.డీ.వో. సంతోష్ కుమార్ స్పందించి మరుగుదొడ్ల లబ్ధిదారుల కోరిక మేరకు ప్రజాప్రతినిధులుసర్పంచ్, ఉప సర్పంచ్లు వాడుకున్న డబ్బులపై మండల ఎం.ఈ.ఓ జావేద్ అధికారి ద్వారా దేవక్క పేట గ్రామంలో గత వారం క్రితం లబ్ధిదారుల సమక్షంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో విచారణ చేపట్టారు. దీంతో దేవక్క పేట గ్రామానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తమ సొంతానికి వాడుకున్నట్లు ఒప్పుకోవడం జరిగింది. దీంతో వాడుకున్న డబ్బులను మూడు రోజుల లోపు తిరిగి అందించాలని ఎం.పీ.వో. జావేద్ ఆదేశించారు. తాజా మాజీ ప్రజా ప్రతినిధుల నుండి వాడుకున్న డబ్బులను భీంగల్ మండల పరిషత్ అధికారులు రికవరీ చేశారు. రికవరీ చేసిన డబ్బులను భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎం.పీ.ఓ. జావేద్ దేవక్క పేట గ్రామానికి వెళ్లి మరుగుదొడ్లు నిర్మించుకున్న 13, మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం భీమవరం మండలంలోని తాళ్లపల్లి, కారేపల్లి, గ్రామాలలో సందర్శించి వన మహొూత్సవం, సానిటేషన్, పారిశుద్ధం, పరిశు భ్రత పనులను పరిశీలించారు. గ్రామస్తులు రోగాల బారిన గురి కాకుండా ఉండేందుకై ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను కొనసాగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కి, పారిశుద్ధ కార్మికులకు, సిబ్బందికి భీమ్గల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జావిద్, ఏపీవో, జి. నరసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులురహీం కుటుంబాన్ని సందర్శించి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మెండోరా మండల కేంద్రానికి చెందిన మధు మేస్త్రి కూతురు నిత్యశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన పటేల్ లింగయ్య అత్త ఎర్రక్కఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబంలో సభ్యులను సందర్శించి పరామర్శించి ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. బాల్కొండ మండల కేంద్రంలో చెందిన మాజీ సర్పంచ్ కాల శ్రీనివాస్ ఇటీవలే గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతిని తెలియజేసి, ఆయా గ్రామాల బాధిత కుటుంబ సభ్యులకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మనోధైర్యం అందజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గట్టుపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరించిన మహేశ్వరం ఎమ్మెల్యే :సబితా ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండల పరిధిలోని గట్టుపల్లి గ్రామంలో చరిత్ర మరువని తెలంగాణ వీరుడు,ఢిల్లీ మొగలుల పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్, విగ్రహావిష్కరణ, తెలంగాణ తొలి మాజీ శాసన మండలి సభాపతి టి.ఎన్.జి.వో మాజీ అధ్యక్షులు శ్రీ కనకమామిడి శ్రీ స్వామిగౌడ్, తో కలిసి ఆవిష్కరించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు.సబితా ఇంద్రారెడ్డి, వారు మాట్లాడుతూ :- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ లాంటి మహనీయుల జీవితాలు ఆదర్శప్రాయం వీరి విగ్రహాన్ని ఆవిష్కరించే భాగ్యం కలిగించినందుకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ హన్మంగళ్ల చెంద్రయ్య ,మండల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంగోత్.రాజు నాయక్,బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్ ,బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ , పిఎసిఎస్సి డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి. నవీన్ ,ఎన్.సుధీర్ గౌడ్ ,సయ్యద్ ఆదిల్ అలీ ,ఐ. నర్సింహ గౌడ్ ,ఆంజనేయులు గౌడ్ ,పర్వతాలు గౌడ్ , ,సమ్యూల్ రాజ్ ,మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి ,మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ సాజీత్ ,గ్రామశాఖ అధ్యక్షులు డి. కృష్ణ యాదవ్ ,శివ, సామ్రాట్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.







# అక్షర విజేత కథనానికి స్పందించిన మోర్తాడ్ ఎస్సై

**ప్రమాదాలకు నిలయంగా మారిన పాలెం ధర్మోరా గ్రామాల మధ్య చెక్ డ్యాం ప్రక్కనే గల రోడ్డు పై వెళ్లకుండా చర్యలు చేపట్టిన ఎస్సై**

**అక్షర విజేత, మోర్తాడ్ :** ప్రమాదాలకు నిలయంగా మారిన పాలెం ధర్మోరా గ్రామాల మధ్య చెక్ డ్యాం ప్రక్కనే గల రోడ్డు పై వెళ్లకుండా ఎస్సై విక్రమ్ చర్యలు చేపట్టారు. మోర్తాడ్ మండలంలోని పాలెం ధర్మోరా గ్రామాల మధ్య గల పెద్ద వాగులో చెక్ డ్యామ్ పక్కనే గల రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని, ఈ రోడ్డు గుండా వర్షాకాలంలో కురుస్తున్న చిరుజల్లులకు రెండు కోతకు గురి కావడం, అక్కడక్కడ గుంతలు పడడం వల్ల ఎన్నో ప్రమాదాలకు ఈ రహదారి గుండా వెళ్లే ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవున్నారు. దీంతో అక్షర విజేత పత్రికలో కథనం రావడంతో చెక్ డాం నిర్మాణం పనులు చేపట్టే అధికారులు, పరిశీలించే సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో, నూతనంగా మోర్తాడ్ మండలానికి నూతన ఎస్సైగా భూపల్లి విక్రమ్ విచ్చేసిన, మూడు నాలుగు రోజులకే ఎస్సై స్పందించి, పాలెం ధర్మోరా గ్రామాల మధ్య గల పెద్ద వాగు లో చెక్ డ్యామ్ పక్కనే నిర్మించిన రోడ్డు పరిస్థితిని మోర్తాడ్ ఎస్సై భూపల్లి విక్రమ్ పరిశీలించి , ఇరువైపులా రాళ్లను ఏర్పాటు చేయించి, రాకపోకలను నిలిపివేశారు. ఆయా గ్రామాల ప్రజలకు సైతం పెద్దవాగు లో గల రోడ్డు నుండి వెళ్లకూడదని, ప్రమాదాలకు గురి కావద్దని మోర్తాడ్ మండల ఎస్సై విక్రం రెండు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. చెక్ డాం కు సంబంధించిన అధికారులు స్పందించక పోయినప్పటికీ, ఎస్సై మాత్రం స్పందించి చర్యలు చేపట్టడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు మోర్తాడ్ మండల ఎస్సై భూపల్లివిక్రమ్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



# మన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్

**అక్షర విజేత మహేశ్వరం** హైదరాబాద్ లోని చంపాపేట్ డివిజన్, కర్మన్ఘాట్ లోని బీజేవైఎం జాతీయ కార్యదర్శి సోలంకి శ్రీనివాస్,నివాసంలో ప్రధానమంత్రి,నరేంద్ర మోడీ, మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్,తో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా సత్య కుమార్, మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో విప్లమాత్మక సంస్కరణ తీసుకొచ్చామని వాటిని వినియోగించుకోవాలని యువతకు ప్రధాని మోదీ, పిలుపునిచ్చారని అన్నారు. ప్రధాని చెప్పిన విషయాలను, సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి , జిహెచ్ఎంసి బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాధా ధీరజ్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి , కడారి జంగయ్య యాదవ్ , శంకర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, రంగారెడ్డి జిల్లా అర్బన్ యువ మోర్చా అధ్యక్షులు పవన్ కుమార్, బిజెపి నాయకులు బాణాల ప్రవీణ్, సిద్దు ముదిరాజ్, ముంత రాములు యాదవ్, శూరకర్ణ రెడ్డి, చిన్న సురేష్ ముదిరాజ్, బండి దీక్షిత, శ్రీధర్, శ్రీనివాస్, రమేష్ గౌడ్ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# స్తంభాలకు ఉన్న చెట్ల తీగలను తొలగించిన సిబ్బంది

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ లోని పలు కాలనీల్లో ఉన్న విద్యుత్స్తంభాలకు చెట్ల తీగలు చుట్టుకోవడంతో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది స్పందించారు. వర్షాలు కురిసినప్పుడు తరచు విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని స్తంభాలకు ఉన్న చెట్ల తీగలనుతొలగించారు



# మోర్తాడ్ లో ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి నాయకులు ఉమ్మడి జిల్లాల ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో మండల బిజెపి నాయకులు కేకును కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని, ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినోత్సవ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. అనంతరం ఎంపీ పుట్టినరోజు సందర్భంగా మండల బిజెపి నాయకులు లక్ష్మీ పటేల్ కర్నే, బీజేవైఎం మండల అధ్యక్షులు జె.డి, గంగారెడ్డి, భోగ దేవేందర్, కోరం ప్రకాష్, లింగాల రాము గౌడ్, మాజీ ఎం.పీ.టీ.సీ లు యామాజీ మురళి గౌడ్, వడ్డం ప్రసాద్, పలువురు బిజెపి నాయకులు స్థానిక సిహెచ్ సి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



# ప్రతి వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్, వాహనానికి ప్లేట్ తప్పనిసరి...

**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామ ప్రజలతో నూతనంగా మోర్తాడ్ మండల ఎస్సైగా విచ్చేసిన భూపల్లి విక్రం గ్రామస్తులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలను, వాహన దారులనుండి ఉద్దేశించి నూతన ఎస్సై భూపల్లి విక్రం ట్రాఫిక్ నిబంధనలపై ఆదివారం రోజున సాయంత్రం అవగాహన కల్పించారు. ప్రతి వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్, వాహనానికి నంబర్ ప్లేట్ తప్పనిసరి కలిగి ఉండాలని, లేనియెడల ఎలాంటి వాహనము నడిపి జరిమాన కు, ప్రమాదాలకు గురికా వద్దని నూతన మోర్తాడ్ మండల ఎస్సై భూపల్లి విక్రమ్, దొనకల్ గ్రామ ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు.



# మోక్ష్ హోటల్ లో ఆహారంలో బొద్దింక

**రూ.5 వేల జరిమానా విధించిన మున్సిపల్ కమిషనర్**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని ఎన్టీ ఆర్ చౌరస్తా లోని మోక్ష హోటల్ లో భోజనం చేస్తున్న ఒక వ్యక్తి ఆహారంలో బొద్దింక ప్రత్యక్షమైంది. దీంతో ఒక్కసారిగా కస్టమర్ షాక్ గురయ్యాడు. వెంటనే మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బందిని హోటల్ కి పంపించి ఫిర్యాదును పరిశీలించారు. ఆహారంలో బొద్దింక ఉందని నిర్ధారించుకొని, హోటల్ యాజమాన్యానికి నోటీస్ అందించి, రూ.5 వేల జరిమానా విధించారు. హోటల్ పరిసరాలు, ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార పదార్థాల నిల్వ ఉంచిన గిన్నెలపైన మూతలు ఉంచాలని ఆదేశించారు.



# జేపీసీ అలుమ్ని క్లబ్ ఉత్తమ జేపీసీ సభ్యునిగా విజయానంద్ కు అవార్డు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జేపీసీ అలుమ్ని క్లబ్ హైదరాబాద్ వారు నిర్వహించిన మిడ్ కాన్ఫరెన్స్ లో సెనేటర్ విజయానంద్ కు ఉత్తమ జేపీసీ సభ్యునిగా అవార్డ్ దక్కింది. ఈ అవార్డు ను జేపీసీ జాతీయ అధికారులు వినయ్ మెహత, మనోజ్ టక్కర్, జోన్ చైర్మన్ జీవీఎన్ రాజు , జోన్ అధ్యక్షులు గోవింద్ కంకాణిలు అందజేశారు. అనంతరం అవార్డు గ్రహిత విజయానంద్ మాట్లాడుతూ తాను చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి జేపీసీ అలుమ్ని క్లబ్ ఉత్తమ జేపీసీ సభ్యుడిగా అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తానని, తనకు సహకరించిన దాతలు హెచ్ ఓ యూఎస్ఏకు చెందిన కోరడా శ్రీలతకి, గుండు నరేష్ కు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జేపీసీ బోర్డు సభ్యులు డీవీఎస్ప్ గుప్త, నవీన్ చావ్లా,విశాఖసమీర్,ఇందుర్ సభ్యులు లావణ్య , శ్రీహరి, ప్రసన్న పాల్గొన్నారు.

# డివిజన్ ఎన్నికల నిర్వహణ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధితెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ల అసోసియేషన్ (%జీఖీూా%) కాగజ్ నగర్ డివిజన్ ఎన్నికలు జరిగాయి. డివిజన్ అధ్యక్షుడిగా అబ్దుల్ ముజావిర్ (డిప్యూటీ రేంజ్ ఆఫీసర్), ప్రధానకార్యదర్శిగా మోహన్ రావు(ఫారెస్ట్ సేక్షన్ ఆఫీసర్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రవణ్ కుమార్ (డిప్యూటీ రేంజ్ ఆఫీసర్),ఉపాధ్యక్షుడిగా రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఎన్నికల నిర్వహణకు కసరత్తు షురూ

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులోఎట్టకేలకు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. మిల్లులోని కార్మిక సంఘాలు ఆన్యూవల్ రిటర్న్ రికార్డులు సెప్టెంబర్ 3లోగా ఆదిలాబాద్ లేబర్ కార్యాలయంలో అందజేయాలని డీసీఎల్ సునీత లేఖలు పంపించారు.మిల్లులో ఉన్న 15 కార్మిక సంఘాలకు లేఖలు అందాయి. 2013లో మిల్లులో చివరి సారిగా ఎన్నికలు జరగ్గా దశాబ్దం ఆనంతరం మళ్ళీ ఎన్నికలు జరగనున్నాయి.




# గల్ఫ్ మోసాలపై ఇంకెన్నాళ్లీ కన్నీళ్లు పుస్తకం రచించిన చాంద్ పాషా...

అక్షర విజేత, మోర్తాడ్ : జగిత్యాల జిల్లాకు చెందిన గల్ఫ్ రిటర్నింగ్ సోషల్ వెల్ఫేర్ వ్యవస్థాపకులు, టి.పి.సి.సి. కార్యవర్గ సభ్యులు, సమాజ సేవకులు గల్ఫ్ మోసాలపై ఇంకెన్నాళ్లు కన్నీళ్లు అనే చైతన్య దీపిక పుస్తకాన్ని రచించి, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు, ఎస్పీ అశోక్ కుమార్కు అందజేసినట్లు గల్ఫ్ బాధితుల సంక్షేమ సంఘం ప్రజా సేవకులు చాంద్ పాషా ఆదివారం రోజున మోర్తాడ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ్రతుకుదేరువు కోసం, తమ కుటుంబ పోషణ కోసం ట్రావెల్స్ యజమానుల మోసాలకు, ఏజెంట్ల మోసాల వల్ల ఎంతోమంది విదేశాల్లో మృత్యు చెందారని, ఎంతోమంది మోసపోయి జైల్లో మగ్గుతున్నారని, అలాంటి బాధితులను దేశవ్యాప్తంగా లక్షలాదిమందిని ఎన్నారై కమిషన్, హెల్ప్ లైన్ సెంటర్కు, కోర్టు ద్వారా, ఎన్నారై సెల్ కు, విదేశాంగ కమిషనర్ కు, విదేశాల లో ఉన్న ఎన్నారై సెల్ కు, ఆయా కంపెనీల యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్లి, మోసాల పాలైన, మృతుపాలైన బాధితుల కుటుంబాలకు గత 25 ఏళ్లుగా న్యాయం చేస్తూ సేవ చేయడం జరిగిందన్నారు. తాను రక్షించిన గల్ఫ్ మోసాలపై ఇంకెన్నిళ్లు, కన్నీళ్లు అంటూ రచించిన పుస్తకాన్ని, తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ,ఎస్పీలకు అందజేస్తానని చాంద్ పాషా తెలిపారు. ఇమిగ్రేషన్ నిబంధనలు ఏజెంట్లు ఏ విధంగా ఉల్లంఘిస్తున్నారని అంశాలపై తన ఆత్మకథ రాసినట్లు షేక్ చాంద్ పాషా తెలిపారు. తాను రచించిన పుస్తకాన్ని చదివిన జగిత్యాల జిల్లా కలెక్టర్, ఎస్పీలు సైతం స్పందించి గ్రామ గ్రామాల్లో ప్రజల్లో చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించి, గల్ఫ్ మోసాలు నియంత్రణకు కృషి చేస్తామని తెలిపినట్లు షేక్ చాంద్ పాషా తెలిపారు. విదేశాల్లో చిక్కుకున్న వేలాది మందిని, మృత్యు చెందిన వారిని సైతం స్వగ్రామాలకు రప్పించడం జరిగిందని షేక్ చాంద్ పాషా తెలిపారు. గల్ఫ్ మృతి చెందిన




వారికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎన్ఆర్ఐ కమిషన్, హెల్ప్ లైన్ సెంటర్, ఎన్నారై పోలీస్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మెనీ పేస్టులో లోపెట్టిందని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సైతం అమలు చేయాలన్నారు. గల్ఫ్ మోసాలపై ఇంకెన్నాళ్లు ఈ కన్నీళ్లు అనే పుస్తకాన్ని త్వరలోనే హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, భాషల్లో సైతం ఆవిష్కరించనున్నట్లు షేక్ చాంద్ పాషా తెలిపారు. గల్ఫ్ ఏజెంట్ల మోసాలకు గురైన బాధితులు ఈ క్రింది సెల్ నెంబర్ 9949321330 కు ఫోన్ చేసి, టీ.పీ.సీ.సీ. ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషాను గల్ఫ్ బాధితులు తనను సంప్రదిస్తే వెంటనేన్యాయం చేస్తానని డాక్టర్ షేక్ చాంద్ పాషా తెలిపారు. ముందుగా తాను రచించిన గల్ బాధితుల మోసాలపై ఇంకెన్నిళ్లు ఈ కన్నీళ్లు పుస్తకాన్ని రచించి అందించడం పట్ల కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ సమీక్షించి, సన్మానించి అవార్డు ,మెమొంటోను, అందజేసినట్లు డాక్టర్ షేక్ చాంద్ పాషా తెలిపారు.

# వసతి గృహంలో ఎం.పీ. ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు

అక్షర విజేత, మోర్తాడ్ : మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామంలో గల బి.సి వసతి గృహంలో విద్యార్థుల మధ్య ఏరుగట్ల మండల బిజెపి పార్టీ నాయకులు, ఉమ్మడి జిల్లాల ఎం.పీ. ధర్మపురి అరవింద్ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. విద్యార్థుల మధ్య కేకును కట్ చేసి విద్యార్థులకు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు కేకును తినిపించుకున్నారు. బి.సి.వసతి గృహంలో గల విద్యార్థులకు మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు ఎం.పీ. ధర్మపురి జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అందజేశారు. ఈ సందర్భంగా ఎయిర్ గట్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి, మాజీ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొల్లి శంకర్ ,కొండఘన శ్యామ్, డి. శేఖర్, ఆనంద్, భూమేష్, రమేష్, వంశీ ఆనంద్, ఎల్. ప్రసాద్లు మాట్లాడుతూ ఎం.పీ ధర్మపురి అరవింద్ మరిన్ని జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొంది ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ ఎంపీగా గెలవాలని, వారు కోరుకున్నారు.



# సొడమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం మండల కేంద్రంలో అఖిల భారత యాదవ సంగం అధ్యక్షుడు దుడ్డు కృష్ణ యాదవ్,ఆధ్వర్యంలో యాదవ సోదరులు నిర్వహిస్తున్న సొడమ్మ తల్లి అమ్మవారి,బోనాల సందర్భంగా జరిగిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,వారు మాట్లాడుతూ పాడిపంటలను,ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నాను అన్నారు.కార్యక్రమంల,పిఎసిఎస్సి చైర్మన్ పాండు యాదవ్ , వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ ,బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి. నవీన్ ,సయ్యద్ ఆదిల్ అలీ ,కర్నాటి మనోహర్ ,సాజిద్ ,సమ్యూల్ రాజ్ ,తెల్జిరి శ్రీశైలం ,గ్రామశాఖ అధ్యక్షులు శివ ,కృష్ణ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యాదవ సోదరు పాల్గొన్నారు.



## ఏడుపాయల కళ్యాణకట్టలో కేశఖండనం సేవలను ప్రారంభించిన ఆలయ ఈఓ చంద్రశేఖర్

అక్షరవిజేత, పాపన్నపేట ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత సన్నిధిలో కళ్యాణకట్ట కేశఖండనం సేవలను ఆదివారం ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. నాయి బ్రాహ్మణులచే భక్తులకు కేశఖండనం సేవలను ప్రారంభించగా, భక్తులు తలనీలాలను సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

## వనదుర్గాదేవి కి ఘనంగా బోనాలు

## అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**అక్షరవిజేత,పాపన్నపేట**తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత ఆలయానికి శ్రావణ ఆదివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం,గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు శంకర్ శర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా అత్యంత సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్,పవన్ శర్మ తదితర అర్చకులు శ్రావణ విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వనదుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పులు...బోనాల ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు, నిమ్మకాయలు,స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

# పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అక్షర విజేత నర్సంపేట ఆర్సి దార కుమారస్వామి





**అక్షర విజేత దుగ్గొండి**తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందింది శ్రావణ మాసం ఆదివారం సందర్భంగా భక్తులు పోచమ్మ అమ్మవారికి బోనాలతో కిటకిటలాడింది ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు బోనాల కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామ ప్రజలతో పాటు అక్షర విజేత నర్సంపేట ఆర్ సి దార కుమారస్వామి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అక్షర విజేత పేపర్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా పోచమ్మ తల్లికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు పత్రికా ఇలాగే మరింత ముందుకు సాగాలని కోరారు,

# వార్డ్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకులం

**అక్షరవిజేత,పెబ్బేరు:**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిల్ల శివారు ఆరో వార్డులో నివాసముంటున్న దాదాపు వంద కుటుంబాలకు పైగా బుడగ జంగాల కులమునకు చెందినవారున్నారు.వారి కుటుంబంలో ఎవరైన చనిపోతే దహన సంస్కారాలకు స్థలం లేదు.చెలిమిల్ల శివారులో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 132 అందుబాటులో ఉన్నది,కావున స్మశాన వాటికకు మాకు అట్టి స్థలం కేటాయించాలని మునిసిపాలిటీ లోని 5,6 వ వార్డ్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు సీతా రామన్ గౌడ్ అద్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి కి వినతిపత్రం అందించారు.ప్రస్తుతం మున్సిపాలిటీ అయిన తర్వాత ఇతర కులాల వారికి స్థలం కేటాయించినట్లుగా మాకు స్థలాన్ని కేటాయించగలరని కోరారు.అలాగే కమీటిహాల్ మంజూరు చేయలని కోరారు.అనంతరం బోరు సమస్యను పరిష్కరించాలని కోరగా అధికారులతో మాట్లాడి చేయిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



# సరస్వతి విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షరవిజేత,పెబ్బేరు:**పెబ్బేర్ మండలం కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాల 2014-2015 సంవత్సరం విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని పెబ్బేరు సహారా ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు అందరూ కలిసి తమకు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి శ్రీ సరస్వతి విద్యానికేతన్ కరస్పాండెంట్ రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం ఎల్లస్వామిసార్ , శంకర్ ,మల్లేష్ ,గోవింద్,దుర్గా ప్రసాద్,శిరీష పాల్గొన్నారు.టీచర్స్ విద్యార్థులకు భవిష్యత్తులో మంచిగా ఎదగాలని దీవిస్తూ ఉన్నత పదవులను అధిగమించాలని మంచి స్థాయిలో ఉండాలని కోరారు.విద్యార్థులు కొంతమంది ఉద్యోగాలు చేస్తూ కొంతమంది ప్రైవేట్ ఉద్యోగాలు కొనసాగిస్తున్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఈ రోజుల్లో ఈ స్థాయిలో మేము ఉండడానికి కారణం ఉపాధ్యాయుల కృషివల్లనే అని విద్యార్థులు వారి యొక్క సంతోషాన్ని తోటి స్నేహితులతో పంచుకున్నారు.

# మల్లికార్జున స్వామినీ దర్శించుకున్న సౌత్ సెంట్రల్ రైల్వే ఏజీఎం



**అక్షర విజేత, కొమురవెల్లి:** సౌత్ సెంట్రల్ రైల్వే ఏజీఎం ధనుంజయులు ఆదివారం రోజున శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బాలాజీ వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు, పూజల అనంతరం అర్చకులు స్వామివారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదం అందించారు.

# ఎల్ వోసి అందజేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** శివాజీనగర్ ప్రాంతానికి చెందిన మోహన్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న చికిత్స నిమిత్తం అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణని సంప్రదించగ వెంటనే హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో మాట్లాడి సీఎం స్వానిధికి లేక సిపారస్ చేశారు. వెంటనే స్పందించిన అధికారులు ధన్ పాల్ లేఖకు స్పందించి 2,50,000 ఎల్ వోసి?పంపించగా ధన్ పాల్ సూర్యనారాయణ మోహన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ ప్రజలకు ఏ అవసరం తక్షణమే స్పందించి ఆదుకుంటాను అని తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ కుటుంబ సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ కి 2,50,00రూపాయలు మంజూరు చేపించినందుకు ధన్యవాదములు తెలిపారు.

# అడవి పందులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**అక్షర విజేత, నందిపేట్**నందిపేట్ మండలం షాపుర్ వద్ద ఆటవి ఆదికారులు విశ్వ సనీయ సమాచారం మేరకు బోలేరో వాహనంను పట్టుకున్నారు. శనివారం రాత్రి ఆటవి రెంజ్ అధికారి శ్రీనివాస్ ,డిప్యూటి రెంజ్ అధికారి సుధాకర్ అధ్వర్యంలో షాపుర్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా బోలేరో వాహనంలో వన్యప్రాణుల వేటకు సంబందించిన సామాగ్రీ గుర్తించారు. అ విషయంలో అందులో ఉన్న డైవర్, ముగ్గురు వ్యక్తులను విచారించేందుకు ప్రయత్నించగా వారు పారిపోయారు. అ వాహనంలో వేటాడి తరలిస్తున్న నాలుగు అడవి పందులను గుర్తించారు. అంతే గాకుండా వేటకు సంబందించిన వలలు జిఐ వైర్లు గుర్తించారు. రాత్రి వేళ గోదావరి తీరంలో కరేంటు షాక్ లు ఇచ్చి లేదా వలలు పెట్టి వణ్యప్రాణులను వేటాడుతున్నట్లు తెలిపారు. వణ్య ప్రాణుల సంరక్షణకు ఆటవి శాఖ కఠిన చట్టలు అమలు చేస్తుందని వాటిని వెటాడినవాటిని చంపి వండిన క ఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



అక్షర విజేత

## హెల్మెట్ పై నగర ప్రజలకు అవగాహన



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు రెండవ టౌన్ పరిధిలో ఆర్ ఆర్ చౌరస్తాలో ఆదివారం హెల్మెట్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 2వ టౌన్ ఎస్ హెచ్ వో యాసిర్ అర్ఫత్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడంతో ప్రమాదాలు జరిగినప్పుడు తలకు ఎలాంటి గాయాలు కాకుండా ఉంటుందన్నారు.

## బిర్యానీ సెంటర్లలో అక్రమ సిట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు

- ఎస్సై శ్వేత, తరిగొప్పుల
- పలు బిర్యానీ సెంటర్ లలో తనిఖి
- సెంటర్ నిర్వాహకులకు,

మద్యం సేవిస్తున్న వారికి కౌన్సిలింగ్

అక్షరవిజేత, తరిగొప్పుల :బిర్యానీ సెంటర్ లలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్వేత తెలిపారు. శనివారం రాత్రి తరిగొప్పుల మండల కేంద్రంలోని పలు బిర్యానీ సెంటర్లలో పర్యవేక్షించి హోటల్లో మద్యం సేవిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం బిర్యానీ సెంటర్ నిర్వాహకులకు హోటల్లో అక్రమ సిట్టింగ్ నిర్వహించడం వలన రోడ్డు పై వాహనాల పార్కింగ్ ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతుందని అంతేకాక ఇరుగు పొరుగున నివాసం ఉంటున్న కుటుంబాలకు ఇబ్బందులు కలుగుతుందని వివరిస్తూ మళ్లీ అక్రమ సిట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పెద్దమ్మ తల్లి ని దర్శించుకున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ

దేవరకొండ పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ బజార్ లో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి సందర్శించి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ అమ్మవారి దివ్వెనలు ఎల్లప్పుడూ దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపీపీ జాని యాదవ్, సీనియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, చైర్మన్ శ్రీశైలం యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరంతో బాలిక మృతి

కొత్తగూడ ఆగష్టు25



మండలం లోని హనుమాన్ తండా లో భూక్య.రాజేందర్, సంధ్య దంపతుల కుమార్తె భూక్య.రూపా ఒకటిన్నర సంవత్సరాలు అభం శుభం తెలియని పాపకు జ్వరం వచ్చిందని నర్సంపేట హాస్పిటల్ కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది బంధువులు తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెద్దమునిగల్లో గంగా హారతి

దేవరకొండ

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నేరేడుగొమ్ము మండలంలోని పెద్ద మునిగల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ సహిత అంకాలమ్మ జాతర మరియు గంగా హారతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై,శ్రీ లక్ష్మీ చెన్నకేశవ సహిత అంకాలమ్మ జాతర మరియు గంగా హారతి కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని,వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు లొకసాని కృష్ణయ్య,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ బాలు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, నాయిని మాధవ రెడ్డి, చైర్మన్ శ్రీశైలం యాదవ్,మాజి ఎంపీపీ గోవింద్,యువజన విభాగ నాయకులు హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ బుచ్చి లచ్చీరాం నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.



## హెరిటేజ్ పార్లర్ ఫ్రాంచైజ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ

కొండమల్లేపల్లి మండలంలోని అంబేద్కర్ చౌరస్తాకు సమీపంలో దేవరకొండ రోడ్డు నందు ఏర్పాటు చేసిన హెరిటేజ్ పార్లర్ ఫ్రాంచైజ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,హెరిటేజ్ పార్లర్ ఫ్రాంచైజ్ షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే షాప్ యజమాని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని మాధవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, బచ్చనబోయిన శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,అందుగుల లింగయ్య, కోట్ల వెంకటయ్య, నాయిని ప్రభాకర్ రెడ్డి హెరిటేజ్ పార్లర్ జోనల్ మేనేజర్ నరేందర్, హెరిటేజ్ ఫ్రాంచైజి యాజమాన్యం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రభుత్వం వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు పెంచాలి

భద్రాద్రి కొత్తగూడెం

స్థానిక భద్రాచలం పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయం ఆవరణలో వికలాంగులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ సమావేశానికి పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కోమగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది,సామాజిక ఉద్యమ నాయకులు, డాక్టర్ భాను ప్రసాద్, ఈటె రాజేశ్వరరావు లు పాల్గొని మాట్లాడుతూ.... సమాజంలోని మానసిక వికలాంగుల పట్ల, వృద్ధుల పట్ల పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వం చేయలేని పనిని కూడా తమకున్న దాంట్లో సేవా సమితి చేస్తుందని కొనియాడారు. ప్రభుత్వం బాధ్యతగా వృద్ధుల, వితంతుల పట్ల లేకపోవడం వల్ల వచ్చే పెన్షన్లు సరిపోక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకుంటూ ముందుకు వెళ్తున్న పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం వికలాంగులకు వృద్ధులకు, వితంతులకు పెంచిన పెన్షన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. వికలాంగుల వృద్ధుల పట్ల ప్రభుత్వం మానవతా దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరు



సామాజిక బాధ్యత వహించాలని వారు అన్నారు. పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి చేస్తున్న మానవత విలువలు కలిగిన ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమకున్న దాంట్లో కొంత తోడ్పాటుని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితికి అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాయుడు, మహాజన మహిళ సమైక్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు లంక యుగంధర్ రావు, అప్పన్న దాసు బాబు, భూక్య కిషన్, బొక్క పున్నమయ్య, బర్ల జాన్ కుమార్, మారం ఈశ్వర్ రెడ్డి, కోట ప్రభాకర్ రావు, కనుక వెంకటేశ్వర్లు, విష్ణు, భూకే శిల్ప, తలపాల అప్పారావు, కంభంపాటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం ఢీకొని వృద్ధుడు మృతి

మునగాల కోదాడ

స్థానిక మునగాలకు చెందిన గుంజ ఎల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మండల పరిధిలోని బరాఖత్ గూడెం శివారులో ఉన్న పొలం వద్దకు వెళ్లి టీవీఎస్ పై తిరిగి వస్తుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన డీసీఎం ఢీ కొట్టడంతో అక్కడికి అక్కడే దుర్మరణం పాలయ్యాడు. ఎల్లయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నట్లు ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com